# మద్యం షాపును తరలించండి...

- కోరాడ ఈశ్వరరావు
- గాల్లో ప్రభుత్వ నిభంధనలు
- మందు బాబులు అడ్డగా గ్రంథాలయ పరిసర ప్రాంతాలు



**పాచిపెంట పెన్ పవర్ అక్టోబర్ 14:**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పాచిపెంట మండల కేంద్రంలో గ్రంథాలయానికి ఎదురుగా ఉన్న వైన్ షాపును తక్షణమే తొలగించి, గ్రంథాలయానికి నిత్యం అధ్యయనానికి వచ్చిన పాఠకులకు విద్యార్థినీ విద్యార్థులకు, రిటైర్డ్ ఉద్యోగులకు, మహిళలకు ఇబ్బందులను తొలగించాలని, వెంటనే వైన్ షాపును వేరే ప్రాంతానికి మార్చాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో పాచిపెంట మండల తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు డి. రాంబాబు, ఎం. సత్యనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు ఎం కృష్ణ మరియు సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రంథాలయానికి ఎదురుగా ఉన్న వైన్ షాపును వెంటనే తొలగించి విద్యార్థినీ విద్యార్థులకు, మేధావులకు, రిటైర్డ్ ఉద్యోగులకు, మహిళలకు అధ్యయనానికి ఆటంకం లేకుండా చూడాలని, ప్రశాంత వాతావరణంలో అధ్యయనానికి అనుకూలంగా ఉన్న గ్రంథాలయం చుట్టూ మందుబాబులు బీభత్సం వలన సారా సీసాలను, ప్యాకెట్లను, కవర్లను పడేసి ఇస్తారాజ్యంగా వ్యవహరించడం అందరికీ తెలిసిన విషయమేనని, ఇప్పటికైనా దీనిపై కలెక్టర్ స్పందించి గ్రంథాలయంకి ఎదురుగా ఉన్న వైన్ షాపును తక్షణమే తొలగించి ఆదుకోవాలని, ఈ విషయంపై అనేకసార్లు అధికారులకు తెలియజేసిన, ప్రజాప్రతినిధులకు తెలియజేసిన ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రివర్యులు గిరిజన శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణికి తెలియజేసి వెంటనే వినతిపత్రం ఇచ్చిన వెంటనే కొద్దిరోజుల్లో వైన్ షాపును తొలగిస్తామని హామీ ఇచ్చిన, నేటి వరకు పట్టించుకోలేదని ఎప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన గ్రంథాలయానికి ఎదురుగా ఉన్న వైన్ షాప్ ను తొలగించకపోతే ఆందోళన కొనసాగిస్తామని డిమాండ్ చేశారు. వెంటనే వైన్ షాపును తొలగించి అందరికీ రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థినీ విద్యార్థులు, నిరుద్యోగులు భవిష్యత్తు కోసం ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గ్రంథాలయం ఆవరణను అభివృద్ధి చేయాలని కోరారు. తాసిల్దార్ స్పందించి జిల్లా అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని కోరాడ ఈశ్వరరావు తెలిపారు.

# సుమిత్రాపురంలో పల్లె పండుగ వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**సీతానగరం పెన్ పవర్ అక్టోబర్ 14:**ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పెద్దఎత్తున కల్పించేందుకు మునుపెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికీ వారంరోజులపాటు నిర్వహించనున్న పల్లె పండుగ వారోత్సవాలను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రారంభం చేశారు. సితానగరం మండలంలోని సుమిత్రాపురం గ్రామంనుండి వల్లరగుడబ గ్రామంవరకు రెండు కిలోమీటర్ల పొడవున రెండు కోట్ల రూపాయలతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో సిసిరోడ్లు, బిటి రోడ్లు, నీటి సంరక్షణ ట్రెంచులు,గోకులాలను పెద్ద ఎత్తున అన్ని గ్రామాల్లోనిర్మించడం జరుగుతుందన్నారు. ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నియోజక వర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. మంచి కార్యక్రమాన్ని రూపు దిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. వారి అడుగుజాడల్లో వారు రూపకల్పన చేసిన పల్లె పండుగ ద్వారా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు నేడు రాష్ట్రంలో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు పెంట సత్యం నాయుడు, రౌతువేణు గోపాలనాయుడు, ఎంపిడిఓ త్రివిక్రమరావు, తహశీల్దార్ ప్రసన్న కుమార్, పార్వతీపురం టీడీపీ నేతలు గొట్టాపు వెంకటనాయుడు, జి చంద్రమౌళి, సీతానగరం పార్వతిపురం గరుగుబిల్లి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అరకు వేలిలో ఈనెల 18వ తారీఖున జాబ్ మేళా

- 3 పేజి తరువాయి

"అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రన్స్పోర్ట్, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్, భారత్ పే యు, ఇతర ప్రముఖ కంపనీలు పాల్గొంటాయి అన్నారు.
కావున జిల్లాలోని 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల మధ్య గల ఇంటర్మీడియట్,డిప్లొమా ,డిగ్రీ , బి.టెక్ మరియు ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూ కు పాన్ కార్డు ,ఆధార్ కార్డు మరియు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000/- నుండి 20,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని డాక్టర్ పి. రోహిణీ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తెలిపారు. మరిన్ని వివరములకు%ఫ్ట్రజూం://ఋఱజూబఅఋఎ.ఖజూ.స్త్రశీఙ.ఱఅ% లేదా o91 91775 17373, 9398338105.సంప్రదించ గలరు.

# పళ్ళు పండించేందుకు రసాయనాలు లేకుండా చూడాలి

- విరివిగా కార్బైట్ వాడటం వలన రోగాలు బారిన పడుతున్న ప్రజలు
- మార్కెటింగ్ కమిటీలో ఉన్న రైపనింగ్ చాంబర్స్ ను వినియోగంలోకి తీసుకురావాలి
- పండగల్లో విపరీతంగా రసాయనాల వాడకం పై తనిఖీలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ను కోరిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు



**పార్వతీపురం పెన్ పవర్ అక్టోబర్ 14:** పళ్ళు పండించేందుకుగాను ప్రాణాంతక రసాయనాల వాడకం లేకుండా చూడాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు కోరారు. సోమవారం ఆయన పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ని కలిసి జిల్లాలో అరటి, మామిడి తదితర వాటికి కాల్షియం కార్బైట్ తదితర ప్రమాదకర రసాయనాలను వాడి కృత్రిమంగా పళ్ళు పండించి విరివిగా అమ్మకాలు చేస్తున్నారన్నారు. వాటి వలన ప్రజలు క్యాన్సర్ లాంటి భయంకరమైన రోగాల భారిన పడే అవకాశం ఉందన్నారు. అంతేగాకుండా ఉదయం అరటిపల్లును కొనుక్కొని ఇంటికి వెళితే సాయంత్రానికి ఆ పళ్ళు కుళ్లిపోతున్నాయన్నారు. రసాయనాల ద్వారా బయటికి పళ్ళు లా కనిపించిన లోపల మాత్రం పూర్తిగా పక్వానికి రాని పరిస్థితి అన్నారు. కసురు కాయలను సైతం రసాయనాలు వేసి పళ్ళుగా భ్రమ పరుస్తూ అమ్మకాలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా అరటి పళ్ళు విషయంలో రసాయనాలు విరివిగా వాడుతున్నారన్నారు. ఈ విషయం తెలిసినప్పటికీ సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మార్కెట్లో విచ్చలవిడిగా రసాయనాలు వాడిన పళ్ళను అమ్మకాలు చేస్తున్నారన్నారు. చేసేది లేక వాటిని కొనుగోలు చేసి ప్రజలు రోగాల భారిన పడుతున్నారన్నారు. పార్వతీపురం మార్కెటింగ్ కమిటీలో గతంలో రైపనింగ్ చాంబర్స్ ను ఏర్పాటు చేశారన్నారు. వాటిలో ఆరోగ్యానికి హానికరం లేనటువంటి ఇథలీన్ ను వినియోగించి పళ్ళను పండించవచ్చన్నారు. అయితే వాటిని వినియోగించడం లేదన్నారు. రానున్న కార్తీక మాసం రోజుల్లో రసాయనాలు వినియోగించే అరటి పళ్ళు అధికంగా విక్రయించే అవకాశాలు ఉన్నాయన్నారు. కాబట్టి తక్షణమే పార్వతీపురం పట్టణం, సాలూరు పట్టణం, పాలకొండ, వీరఘట్టం తదితర పట్టణాలతో పాటు పల్లెల్లో సైతం రసాయనాలు వినియోగించి కృత్రిమంగా పండించే పళ్ళు విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ తక్షణ చర్యలకై మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు.

# పల్లె పండగ- పంచాయతీ వారోత్సవాలు.......









- పల్లెలు ప్రగతే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం......
- టిడిపి సీనియర్ నాయకులు కరక సత్యనారాయణ.....
- గ్రామాల అభివృద్ధికి ఏడు కోట్ల మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం...
- టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ.......

**నాతవరం పెన్ పవర్ (అక్టోబర్ 14):** పల్లెలు ప్రగతే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని మండల టిడిపి సీనియర్ నాయకులు,మాజీ జడ్పిటిసి కరక సత్యనారాయణ అన్నారు.సోమవారం నాతవరం మండలంలో గల పి.జగ్గంపేట, పీకే.గూడెం,గునుపూడి,ఎస్ బి.పట్నం,చిన గొలుగొండ పేట గ్రామాల్లో పల్లె పండగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ డ్రైనేజ్,సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడం జరిగిందని అన్నారు.నాతవరం మండలానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఏడు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఇప్పుడు ఏదైతే గ్రాంట్స్ తో నిర్మాణాలకు శంకుస్థాపన చేశారో దానికి సంబంధించిన పనులు ఫిబ్రవరి నెలాఖరి లోపల పూర్తి చేయాలని,ఆ విధంగా పూర్తి చేసినట్లయితే మరింత గ్రాంట్స్ మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాట్లాడుతూ కోటమీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండగ కార్యక్రమానికి గ్రామాలలో విశేష స్పందన లభిస్తుందని,మొదటిరోజు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఐదు గ్రామాలకు సంబంధించి 50 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు సింగంపల్లి సన్యాసిదేముడు,నేతల విజయ్ కుమార్,పారుపల్లి కొండబాబు,మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు సత్యవతి, మండల రైతు సంఘం అధ్యక్షులు పైల సూరిబాబు,మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మాణిక్యం,జనసేన పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, బంగారు సూరిబాబు,పిఆర్డిఇ ఈశ్వరరావు,పిఆర్జెఈ వెంకటేశ్వరమ్మ,ఏపీఓ చిన్నారావు,పి.జగ్గంపేట టిడిపి నాయకులు అడిగర్ల భాస్కరరావు,అంకంరెడ్డి నాని బాబు, మాజీ సర్పంచ్ గోవిందు,పైల గోవిందరావు, ఎస్బి పట్నం సర్పంచ్ లోకవరపు సత్యనారాయణ, గునపుడు మాజీ సర్పంచ్ గున్నాబ్బాయి మాస్టారు, సర్పంచ్ వేముల సూర్యనారాయణమూర్తి, యువ నాయకులు పోలుపర్తి సాయి,కొంద్రు మరిడియ్య,కరక జమీలు,చింతకాయల శ్రీనివాస్,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.






# పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు సూచన మేరకు..

## రూ.17.80 లక్షల జీవీఎంసీ అభివృద్ధి నిధులతో శంకుస్థాపన






**ఎన్ఏడి, పెన్ పవర్, అక్టోబరు 14** : జీవీఎంసీ 90వ వార్డ్, వినోద్ నగర్ నందు సిసి డ్రైనేజ్ లో పూడిక పేరుకుపోయి శిథిలావస్థకు చేరుకోవడం, మరియు వినోద్ నగర్ కాలనీ లోనికి ప్రవేశించి, అప్రోచ్ రోడ్ గుంతలు పడి, ప్రమాదాలు జరుగుతున్నాయని, సమస్యను స్థానిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, నాయకులు వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురాగా, దీనిపై కార్పొరేటర్ స్పందించి, పశ్చిమ నియోకవర్గం శాసనసభ్యులు గణబాబుకు తెలియజేయగా ఆయన సూచన మేరకు రూ.17.80 లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించి, నేడు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు యలమంచిలి ప్రసాద్, కార్యదర్శి కలిశెట్టి కానకరావు, ఏఈ.వెంకట లక్ష్మీ, విశాఖ జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు, వినోద్ నగర్ రెసిడెన్షియల్ అసోసియేషన్ ప్రతినిధులు ఏ స్ ర్ శ్రీను, వేముల నర్సింగ్ రెడ్డి, అబ్దుల్ బషీర్, బొడ్డేపల్లి వేణు గోపాల్, యుగంటేశ్వర్ రావు, సాగి కృష్ణ మూర్తి రాజు, జోగరావు, మురళి, ధనవేణి,లత,తాడివాలస వెంకట్ రావు, జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం వర్క్స్ ఇన్స్పెక్టర్లు రామ కృష్ణ, సోమేశ్, మహిళలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురంలో "బూరి కృష్ణ" అన్నదానం






**పార్వతీపురం పెన్ పవర్ అక్టోబర్ 14:**
పార్వతీపురం పట్టణంలోని కొత్తవలసలో బూరి కృష్ణ పెళ్లి రోజు సందర్భంగా పార్వతీపురం వీర బ్రహ్మం విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల ఫిర్యాదుల్లో..

- అలసత్వం వహించకండి కమిషనర్ శంఖబ్రత భాగ్చి
- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 58 ఫిర్యాదులు





**విశాఖపట్నం, పెన్ పవర్, అక్టోబరు 14 :** ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించకండని జిల్లా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలను నగర పోలీసు కమీషనర్ కు శంఖబ్రత భాగ్చి జారీ చేశారు. ప్రతి సోమవారం పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఈ రోజు 58 ఫిర్యాదులు వచ్చాయి.
అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ శంఖబ్రత భాగ్చి, ఐ.పీ.ఎస్. ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహిస్తున్నారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగర పోలీసు కమిషనర్ సమక్షంలో నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 58 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసినారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి, ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. ఫిర్యాదుదారులిచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాల ప్రక్రియ పూర్తి





- లాటరీ పద్ధతిలో 52 దుకాణాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ
- అందరికీ ఆమోదయోగ్యంగా మద్యం దుకాణాలు
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**పార్వతీపురం పెన్ పవర్ అక్టోబరు 14 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీ ప్రక్రియను జిల్లాలో అత్యంత పారదర్శకతతో చేపట్టామని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు.

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా జిల్లా లోని 52 మద్యం దుకాణాల కేటాయింపు కార్యక్రమం స్థానిక ఎం.ఎ. నాయుడు కన్వెన్షన్ హాలులో సోమ వారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక,సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ హాజరు కాగా అధికారులు టెండర్ బాక్స్ లను తెరచి, దరఖాస్తు దారుల సమక్షంలో లాటరీ ప్రక్రియను ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్ని దరఖాస్తులను అయినా, ఎక్కడి నుంచి అయినా టెండర్ వేసే అవకాశం కల్పించడం జరిగిందని, తద్వారా జిల్లాలో గల 52 మద్యం దుకాణాలకు 1393 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఒక్కో దుకాణానికి అత్యంత పారదర్శకంగా లాటరీ నిర్వహించారని, లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందరికీ ఆమోద యోగ్యంగా, ప్రజల శ్రేయస్సును కోరుతూ మద్యం దుకాణాల కేటాయింపులలో అందరికీ సమాన అవకాశం కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన మద్యం అందించడానికే నూతన మద్యం పాలసీని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. చట్టబద్ధంగా నిర్వహించే కార్యక్రమంలో అధికారులు, వ్యాపారుల సహకారం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మద్యం నూతన విధానాన్ని జిల్లాలో పక్కాగా అమలయ్యేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ కోరారు.

జిల్లాలో 52 మద్యం దుకాణాల వివరాలు దిగువ పట్టిక ద్వారా తెలియజేయడమైనది.....




ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ రామచంద్రరావు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిషోర్, ఎక్సైజ్ శాఖ సి ఐ, ఎస్ఐలు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి నడ్డి విరుస్తున్న నిత్యావసర సరుకుల ధరలు...లోక్ సత్తా

- నాణ్యమైన మద్యం 99 రూపాయలు- లీటరు నూనె 160 రూపాయలు ఇదీ పరిస్థితి
- బొబ్బిలిలో తక్షణమే రైతు బజారు ఏర్పాటు చెయ్యాలి..





**బొబ్బిలి పెన్ పవర్ అక్టోబర్ 14** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత కొంత కాలం నుండి అనూహ్యంగా నిత్యావసర సరుకుల ధరలు, కూరగాయల ధరలు అమాంతం ఆకాశాన్ని అంటాయి అని, ప్రభుత్వం ఈ ధరల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అని, కేవలం రైతు బజారు ఉన్న చోట మాత్రం రాయితీ మీద నూనె, టమాటా ప్రభుత్వం ఇచ్చే ఏర్పాటు చేసింది అని, మరి రైతు బజారు లేని చోట ప్రజల పరిస్థితి ఏమిటి...? అని, బజారులో ఏ ధర చెబితే ఆ ధరకు కొనుక్కోవటమేగా మరి 99 రూపాయలకే నాణ్యమైన మద్యం ఇస్తాం అని ప్రకటించిన ప్రభుత్వం నిత్యావసర సరుకులు, కూరగాయలు ప్రజలకు రాయితీ మీద ఇవ్వలేరా...? అని, రాష్ట్రంలో మద్యం పాలసీ అమలు చేసే విధానం మీద ఉన్న శ్రద్ధ నిత్యావసర సరుకుల ధరల నియంత్రణపై లేదు అని, దసరా పండగ నాడు తెల్ల రేషన్ కార్డు దారులకు ఇస్తానన్న చంద్రన్న కానుకలు లేవు అని, కనీసం కంది పప్పు కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు ఇవ్వలేకపోయారు అని, సామాన్యులు ఎలా ఇబ్బందులు పడినా మనం మాత్రం సంపద సృష్టిలో భాగంగా మద్యం పాలసీ అమలు చేసి డబ్బులు పిండుకోవడమే అని, నాణ్యమైన మద్యం ఇస్తే ఆ కుటుంబంలో ఒక్కడే తాగి అనారోగ్యం పాలవుతాడు అని, నాణ్యమైన నిత్యావసర సరకులు రాయితీపై ఇస్తే ఆ కుటుంబం మొత్తం ఆరోగ్యంగా జీవిస్తారు. కనీసం ఇకనైనా పాలకులు, అధికారులు సమీక్ష చేసి దళారుల బెడద లేకుండా చేసి ప్రజలకు కనీస ధరలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు అందించే ఏర్పాటు చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

బొబ్బిలిలో రైతు బజారు లేకపోవడం వలన బహిరంగ మార్కెట్ లో వ్యాపారస్తులు ఏ ధర చెబితే ఆ ధరకు నిత్యావసర సరుకులు కొనుగోలు చేసే పరిస్థితి. దీనివల్ల సామాన్యులు, మధ్యతరగతి వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి బొబ్బిలిలో రైతు బజారు ఏర్పాటు చెయ్యమని పాలకులని, అధికారులని ఎన్ని సార్లు చెప్పినా ఏర్పాటు చెయ్యడం లేదు. పాలకులు మారుతున్నారే తప్పా ప్రజల కోసం రైతు బజారు కూడా ఏర్పాటు చెయ్యలేని నిస్సహాయస్థితిలో మన పాలకులు,అధికారులు ఉన్నారు. కనీసం ఈ కూటమి ప్రభుత్వ నాయకులు అయినా స్పందించి తక్షణమే బొబ్బిలిలో రైతు బజారు ఏర్పాటు చేసి సామాన్యులను ధరాభారం నుండి ఆదుకోవాలని లోక్ సత్తా పార్టీ తరపున మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను అని దామోదర రావు తెలిపారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 14 :** దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్ఠింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి వెండి కిరీటం బహుకరణ.





**గాజువాక..పెన్ పవర్ :**గాజువాక నియోజకవర్గం పరిధిలోని స్థానిక 66 వార్డులో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వారికి

ఈరోజు శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి (గాజువాక). వెండి కిరీటం, వెండి హారం, సుమారుగా 250000/- వేలు కేసారపు సతీష్ దంపతులు అమ్మవారికి బహుకరించడం జరిగింది .ఈ సందర్భంగా ఆలయ కమిటీలిశ్రీ కేశారపు సతీష్ దంపతులను వడ్లపూడి ఆర్యవైశ్య సంఘం మరియు గాజువాక ఆర్యవైశ్య సంఘం వారు వారిని ఘనంగా సత్కరించడం జరిగింది.

# జిల్లా అధికారులతో మంత్రి సంధ్యారాణి సమీక్ష





**సాలూరు పెన్ పవర్ అక్టోబర్ 14:**పార్వతీపురం మన్యం జిల్లా అధికారులతో స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన శాఖా మాత్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి ఇంటి వద్ద సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో జరుగుతున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో శంకుస్థాపనలు ఎటువంటి సమస్యలు లేకుండా కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, వెంటనే పనులు ప్రారంభం చేయాలని జిల్లాలో గల అధికారులకు మంత్రి సంధ్యారాణి సూచనలు చేసారు.

# ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలి





- అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్ ఆదేశాలు
- జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 26 ఫిర్యాదులు

**అనకాపల్లి, పెన్ పవర్, అక్టోబరు 14 :** ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 26 ఫిర్యాదులు అందాయి. సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా సూచించారు. అనకాపల్లి, జిల్లా పోలీసు కార్యలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన 26 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మరియు అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ పాల్గొన్నారు.

# పల్లె పండుగ - పంచాయతి వారోత్సవాలు





- మాకవరం పంచాయతిలో అభివృద్ధి పనులకు శ్రీకారం
- పంచాయతీ సర్పంచ్ వి గంగాధర్, ఈఓపిఆర్డి చిన్నన్న

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 14.**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము ఏర్పడిన తరువాత ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభల్లో గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీర్మానం చేసి నివేదికలు అందజేయడంతో ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. దింతో సోమవారం మండలంలో గల మాకవరం పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ వి గంగాధర్ ఈ ఓ పి ఆర్ డి వి చిన్నన్న ఆధ్వర్యంలో పంచాయతీ కేంద్రంలో పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు పల్లె పండుగ వారోత్సవాలు ప్రతి పంచాయతీ కేంద్ర పరిధిలో నిర్వహిస్తున్నట్టు వారి తెలిపారు. అనంతరం ఈవోపీఆర్డి చిన్నన్న మాట్లాడుతూ గ్రామ సభల్లో తీర్మానం చేసిన ప్రకారం గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. దీంట్లో భాగంగానే మాకవరం పంచాయతీ పరిధిలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ తో ఖండిత కందకాలు, పనులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలోఎంజిఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో నాయుడు, వైసీపీ నేత దామోదర్ తో పాటు సచివాలయ సిబ్బంది ఎంజీఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ స్వతంత్రత కాపాడాలని కోరుతూ ధర్నా



**పార్వతీపురం పెన్ పవర్ అక్టోబర్ 14:**జిల్లా ఏర్పాటు తర్వాత పార్వతీపురం ఐటిడిఎ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని, ఇది ఏమాత్రం సహించేది లేదని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ హెచ్చరించారు. ఈమేరకు చలో ఐటీడీఏ పేరుతో ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఐటీడీఏకు రెగ్యులర్ పీఓ, డీడీ లేకపోతే పాలన ఎలా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గిరిజన సంక్షేమం కోసం ఐటీడీఏకు వచ్చే డబ్బులు గిరిజన సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు .

గిరిజన విద్యార్థుల మరణాలు పాలకులకు పెట్టావా...? అని ఆగ్రహం వ్యక్తంచేశారు .ఏఎన్ఎమ్ ల నియామకం హామీ, మొదటి సంతకం ఏమయ్యిందని గిరిజన సంక్షేమం మంత్రిని ప్రశ్నించారు.

ఐటీడీఏ స్వతంత్రతను కాపాడాలని, పాలక వర్గ సమావేశాలు ఏర్పాటు చేసి గిరిజన సమస్యలు చర్చించాలని డిమాండ్ చేశారు.

పీఓ ఆధ్వర్యంలో గిరిజన స్పందన ఏర్పాటు చేయాలని కోరారు.

వైటీసీ, గిరిజన గర్భిణీ స్త్రీలు వసతి గృహం సిబ్బందికి పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు.దఐటీడీఏ గిరిజన సంక్షేమం ఆశ్రమ పాఠశాలల్లో కుక్, కమాటీ, వాచ్ మెన్ తదితర ఖాళీ పోస్టులు గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జీవో మూడు పునరుద్ధరణ కోసం ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని, గిరిజన డిఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు.

అనంతరం జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ లకు వినతిపత్రాన్ని అందజేశారు.

ఈకార్యక్రమంలో నాయకులు గంగరాజు, ప్రభాకర్, సీతారాం వెల్లూరు, బంగార్రాజు, భాస్కరరావు, నాగార్జున, ముత్యాల, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# జోన్ 8 జోనల్ కమిషనర్ పబ్లిక్ గ్రీవెన్స్ కి 5 ఫిర్యాదులు



**వేపగుంట, పెన్ పవర్, అక్టోబర్ 14** : జోన్ 8 ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 5 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలని జోనల్ కమిషనర్ కె హేమావతి ఆదేశాలు జారీ చేశారు. గ్రీవెన్స్ ఫిర్యాదులు నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. నేటి ఫిర్యాదుల్లో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 3, ఈఈకి 1, ఏఈ వాటర్ సప్లై 1 వచ్చాయి. జెడ్సి ఫిర్యదులు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి, సత్వర న్యాయం అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ ఏవో నారాయణరావు, జీవీఎంసీ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పల్లె పండగ... ప్రగతికి అండ...!



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్14:** గ్రామాలు స్వయం అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించే అభివృద్ధి నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మెరిరోజ్ అన్నా రు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా సోమవారం మూలపేట సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో రచ్చబండ,మరియు కందకాలు నిర్మాణం నకు శంకుస్థాపన చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 2 లక్షలతో ఈ పనులు ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.వీటితో పాటు 7కిలోమీటర్లు బి టీ రోడ్డు,2 కిలోమీటర్లు సి సి రోడ్లు,3 సి సి డ్రైన్స్ కూడా ప్రతిపడించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి రవీంద్ర, వి ఆర్ ఓ కుమారి, వి ఆర్ పి సింహాచలం,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అలాగే ఆడకుల పంచాయితీ కృష్టారంలోను, కాగా చింతలపూడి పంచాయతీ గింజర్తి లో కూటమి నాయకులు ఆధ్వర్యంలో. పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు.

# ప్రతి గ్రామంలో కిషోర్ బాలికల పేర్లు నమోదు చేయాలి.

కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి వెల్లడి



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 14:** మండలంలో ఉన్న33 పంచాయితీల్లో అన్ని గ్రామాల్లో 15 ఏళ్లు నుంచి 18 ఏళ్లు లోపు కిషోర్ బాలికల పేర్లను విధిగా నమోదు చేయాలని సీడీపీవో విజయకుమారి అన్నారు. ఐసిడి స్ కార్యాలయంలో సోమవారం పిఓ విజయకుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ప్రతి ఒక్కరూ కిషోర్ బాలికలతో ఒక గ్రూప్ క్రియేట్ చేసుకుని వారిని విద్యా, ఆరోగ్య, అంశాలపై అవగాహన పర్చాలని తెలిపారు. కెరీర్ పై కౌన్సెలింగ్ఇవ్వాలని ,ఆత్మవిశ్వాసం బలపడేలా చూడాలని పి ఓ విజయకుమారి కార్యకర్తలకు తగిన సమాచారం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో. సూపర్వైజర్లు సునీత,కనకమహాలక్ష్మి,కొండమ్మ, బాలమని తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుక

కేక్ కట్ చేసిన మండల టీడీపీ నాయకులు



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 14:**ముంచంగిపుట్టు మండల కేంద్రంలో మాజీ మంత్రి, టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ పుట్టినరోజు వేడుకను మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ నిండు నూరేళు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్, వనభాసింగి సర్పంచ్ వనుగు లక్ష్మణ్, కిలగడ సర్పంచ్ కె. శివ శంకర్,లక్ష్మిపేట మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి మజ్జి చిన్ని బాబు, యూనిట్ ఇంచార్జి మండి ప్రభాకర్, యూనిట్ ఇంచార్జి మండి బీమన్న యూనిట్ ఇంచార్జి మండి కిషోర్ బూత్ ఇంచార్జులు కె. మోహన్ రావు, వంతల లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఉన్న ఊరు, కన్న తల్లిని మరువరాదు





- సొంత గ్రామం లబ్బూరు లో సేవా కార్యక్రమాలు
- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 14.**పుట్టిన ఊరును జన్మనిచ్చిన తల్లిని ఎప్పటికి మరచిపోకూడదని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు.
తనకు జన్మనిచ్చిన లబ్బూరు స్వగ్రామంలో వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు సోమవారం దుస్తులు పంపిణీ చేసమని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ అరబీరు సుభద్ర అన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ సుభద్ర మాట్లాడుతూ నేను ఈ స్థాయికి రావడానికి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవడానికి తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఉన్న ఊరు ముఖ్య కారణం అన్నారు. మండలంలో గల జోలాపుట్టు పంచాయతీ లబ్బూరు గ్రామ కాలనీలో తమ సొంత సొమ్మును వెచ్చించి దసరా పండుగను పురస్కరించుకొని, వృద్ధులు, వితంతువులు వికలాంగులకు చీరలు, దుప్పట్లు, లుంగీ, తువాలు, దుస్తులు, అందించమన్నారు. సొంత గ్రామంలో నిరాశ్రయులకు తనకు తోచిన సాయం చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. అమ్మమ్మలు, తాతయ్యలు వృద్ధులు, వికలాంగులకు చిరు సాయం చేసే అవకాశం కల్పించినందుకు ఆ భగవంతుడికి ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నానని పేర్కొన్నారు. కన్నాతల్లి ఉన్న ఊరు రుణం తీర్చుకోవడంలో ఎప్పుడూ ముందుంటానని తెలియజేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించిన ఈ గ్రామానికి, మండల ప్రజలకు తాను ఎప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు పార్టీ సీనియర్ నేతలు అరబీరు జగబంధు జెవివిఎన్ మూర్తి, జయదేవ్, బుద్ధ, తదితరులు పాల్గొన్నారు.

## వంచుల పంచాయితీలో ఘనంగా "పల్లె పండుగ" కార్యక్రమం



● పాల్గొన్న ఉమ్మడి కూటమి నాయకులు



గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 14:అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల గ్రామపంచాయతీ పరిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పల్లె పండుగ కార్యక్రమాన్ని ఘనంగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో గత ఆగస్టు నెలలో ఏర్పాటు చేసిన పంచాయతీ గ్రామ సభలో గుర్తించిన అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడమే లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్లె వీర వెంకట్ అన్నారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ఉమ్మడి మిత్రపక్షాల ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామ పంచాయితీలకు నిధులు కేటాయింపు కార్యక్రమాన్ని చేపట్టారని దీనివలన ఇప్పుడు గ్రామపంచాయతీలు ఆర్థిక పరిపుష్టితో వర్ధిల్లుతున్నాయని గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామపంచాయతీలకు ఎటువంటి నిధులు విడుదల కాకపోవడంతో పంచాయితీలో జరగాల్సిన కనీస కార్యక్రమాలు కూడా అమలు చేయలేని పరిస్థితి నెలకొందని అటువంటి పరిస్థితులలో వచ్చిన ఉమ్మడి మిత్రపక్షాల ప్రభుత్వం సకాలంలో పంచాయతీలకు నిధులు విడుదల చేసి గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గూడెం కొత్తవీధి జనసేన పార్టీ అధ్యక్షుడు కొయ్యం బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పంచాయతీలు ఆర్థిక పరిపుష్టి చెందే విధంగా నిరంతరం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను సకాలంలో విడుదల చేస్తూ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రత్యేక బాట వేశారని అలాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందించే నిధులు పారదర్శకంగా అమలు జరిగే విధంగా గ్రామ సభలను నిర్వహించి ప్రజలే తమకు కావాల్సిన పనులను గుర్తించే కార్యక్రమాన్ని చేపట్టి వాటిని అమలు చేయడానికి పల్లె పండుగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఆయన అన్నారు.బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బోండ్ల చిరంజీవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని ప్రభుత్వం అమలు చేసే పనులను చూడలేని గత ప్రభుత్వ పాలకులు చెడు ప్రచారానికి పాల్పడుతున్నారని ఇది వారికి తగదన్నారు. పల్లె పండగ కార్యక్రమం ద్వారా ప్రతి పల్లెలోనూ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నారని ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జాతీయ ఉపాధి హామీ పథకంతో భారీ ఎత్తున పల్లెలకు కావలసిన పథకాలు అమలు చేసే కార్యక్రమాన్ని పల్లె పండుగ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నారని అన్నారు.తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి విష్ణుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తమ గ్రామానికి ఏ విధమైన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలో దానికి సంబంధించి ప్రజలకే ప్రభుత్వం అవకాశం కల్పించిందని అందులో భాగంగానే జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రతి పల్లెలోనూ పథకాల అమలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బూత్ కన్వీనర్ గడుతూరి పరమేశ్వరరావు జనసేన పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొయ్యం ఇమ్మానుయేల్ మండల సీనియర్ నాయకులు గుండ్ల రఘువంశి వనపల ఈశ్వరరావు,నాడలి సత్య రావు,టిడిపి సీనియర్ నాయకులు పాండురాజు తో పాటు ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.



## సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం







**గూడెం కొత్త వీధి పెన్ పవర్ అక్టోబర్ 14:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సిఆర్పిఎఫ్ ఏ 234 బెటాలియన్ కు చెందిన పోలీసుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ ఏకే నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అమలు చేశారు. పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న తుప్పలు మరియు పరిసరాల పరిశుభ్రత వంటి కార్యక్రమాన్ని అమలు చేశారు.ఈ కార్యక్రమంలో పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కె.పృథ్విస మరియు హాస్పటల్ సిబ్బంది గ్రామస్తులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బోనంగిపల్లి లో పిచ్చికుక్కల సైర విహారం -గిరి బాలికకు కుక్క కాటు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 14:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని బోనంగి పల్లి గ్రామంలో పిచ్చికుక్కల స్వైర విహారం చేయడంతో గ్రామంలోని కేశవరావు కుమార్తె కొర్ర సిరిమల్లె(11) ను తీవ్రంగా గాయపరిచాయి. దాంతో కేశవరావు తన కుమార్తెను సకాలంలో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు.పంచాయతీ అధికారులు చర్యలు తీసుకొని పిచ్చికుక్కలను తరిమికొట్టాలని ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# గుడ్ల డాక్టర్ అస్తమయం.



**మధురవాడ పెన్ పవర్ అక్టోబర్14 :** గత 46 ఏళ్లగా మధురవాడ ప్రజలకు వైద్య సేవలు అందించిన ఎన్.అచ్యుతారామం(గుడ్ల డాక్టర్)ఆదివారం పరమపదించారు. 1948 సంవత్సరంలో జన్మించిన ఆయన 1969 సంవత్సరంలో వైద్య ఆరోగ్య శాఖలో చేరి 1978-2003 వరకు మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారిగా విధులు నిర్వహించారు. 2006 సంవత్సరంలో ఉద్యోగ విరమణ చేశారు. మధురవాడ పరిసర 14గ్రామాల ప్రజలకు రెండు రూపాయలకే వైద్య సేవలను అందించిన ఘనత ఆయనకే దక్కింది. మధురవాడలో స్థానిక ప్రజలకు ఆయన రెండు రూపాయలు డాక్టరుగా,గుడ్ల డాక్టరుగా సుపరిచితులై వైద్య సేవలను అందించేవారు.

# ధాన్యం కొనుగోలుకేంద్రాలు లేక దళారులదే రాజ్యం..!

వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, పీసా కమిటీ నేతలు



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 14:**ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రతి ఏడాది దళారులదే రాజ్యం అవుతుందని, ఈ ఏడాదైనా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైసిపి వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, మండల పీసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గోకిరి చిన్నారావు, కాకర స్వామి నాయుడు డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ... ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక, దళారులు రైతుల నుండి ధాన్యాన్ని అతి తక్కువ ధర చొప్పున సేకరించుకొని, వారు స్టాక్ పెట్టుకొని ఎక్కువ ధరకు విక్రయించుకుంటున్నారని, దీనివలన ఎంతో ఆర్థిక శారీరక, శ్రమ వెచ్చించిన రైతులు మోసపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక రేపో మాపో ధాన్యం నూర్పులు జరగనున్నందున మండలంలో కొయ్యూరు, శరభన్నపాలెం, డౌనూరు, బాలారం కేంద్రాలుగా మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

**నిబంధనల మేర మద్యం షాపులు ఏర్పాటు చేయాలి:**

మండల కేంద్రంలో ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి మద్యం షాపును గుడికి, బడికి నిర్ణీత దూరంలో ఏర్పాటు చేయాలని మండల పీసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గోకిరి చిన్నారావు, కాకర స్వామి నాయుడు డిమాండ్ చేశారు. నిబంధనలను అతిక్రమించి మద్యం షాపు ఏర్పాటు చేస్తే పీసా కమిటీ ద్వారా ప్రజలు అడ్డుకుంటారని వారు హెచ్చరించారు.

# విశాఖ డెయిరీ యాజమాన్య భూ కబ్జా.

- ఐదు వందల కోట్ల భూమి కొట్టేసిన విశాఖ డైరీ పాలక వర్గం.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం అక్టోబర్ 14** :భూ కబ్జా పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కు, రెవె న్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి కు,రాష్ట్ర సి సి ఎల్ ఏ కమిషనర్ తో పాటు విశాఖ కలెక్టర్,జీవీఎంసీ కమిషనర్,పోలీసు కమిషనర్ కు ఫిర్యాదు చేసిన జీవీఎంసీ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ విశాఖ రెవిన్యూ డివిజన్ పరిధి చిన్నగదిలి సర్వే నెం-13,21%ఉ%26 లోని 7.95 ఎకరాల లో ఐదు వందల కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమి ని విశాఖ డైరీ యాజమాన్యం కబ్జా,సోమవారం విశాఖ కలెక్టర్ కార్యాలయం లో , జీవీఎంసీ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో జిల్లా కలెక్టర్ వారికి ,జీవీఎంసీ అదనపు కమీషనర్ కు ఫిర్యాదు చేసిన జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ,కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి కబ్జా పై నగర పోలీస్ కమీషనర్ కు శ్రీ విజయ విశాఖ డైరీ యాజమాన్యం పై ఫిర్యాదు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశుసంవర్ధక పాడి పారిశ్రామికాభివృద్ధి మరియు మత్స్య శాఖ కు, ప్రత్యేక కార్యదర్శి పురపాలక %ఉ% పట్టణాభివృద్ధి శాఖ కు కూడా ఫిర్యాదు విజయ విశాఖ డిస్ట్రిక్ట్ కో-అపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియ న్ లిమిటెడ్ కంపెనీ కి అ భూమిపై ఎటువంటి యాజమాన్య హక్కులు లేకపోయినప్పటికి ప్రభుత్వ భూమిని ఆక్రమణ చేసి అక్కడ వివిధ భవన నిర్మాణాలు చేసారు,కో-అపరేటివ్ సొసైటీ చట్టం 1964 ప్రకారం శ్రీ విజయ విశాఖ డిస్ట్రిక్ట్ కో-అపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్ కంపెనీ సొసైటీ పరిధిలోనికి రాదు,ఇది ఒక కంపెనీ క్రిందకు వస్తుంది కాబట్టి కంపెనీలకు ఎక్కడ కో-అప రేటివ్ సొసైటీ చట్టం 1964 ప్రకారం భూములు కేటాయించడం జరగదు,శ్రీ విజయ విశాఖ డిస్ట్రిక్ట్ కో అపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్ కంపెనీ ఆక్రమణలో ఉన్న ఈ భూమిపైన ఇప్పటికె రెండు మూడు సార్లు గత ప్రభుత్వాలు ప్రత్యేక కమిటీలు వేసి విచారణ చేసారు,దీనిపై విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని కబ్జా లో వున్నా భూమి ని తిరిగి స్వాధీనం చేసుకోవాలి కలెక్టర్ , ఇతర ఉన్నతాధికారులను కోరిన పీతల మూర్తి యాదవ్

# ముగిసిన మద్యం షాపుల లాటరీ





### అత్యంత పారదర్శకంగా లాటరి నిర్వహణ
### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు, పెన్ పవర్,అక్టోబర్ 14:**అల్లూరి సీతారామరాజు జిల్లాలో 40 మద్యం షాపుల నిర్వహణకు సోమవారం జరిగిన లాటరి ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. పాడేరులో పది,అరుకులో ఆరు, చింతపల్లిలో ఆరు, రంపచోడవరంలో పది, చింతూరులో ఎనిమిది మొత్తం 40 మద్యం షాపులకు గాను 1205 దరఖాస్తులు వచ్చాయని, ఐతే సోమవారం స్థానిక విఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన లాటరిలో గెలుపొందిన వారికి షాపులు కేటాయించడం జరిగిందని, కాగా గెలుపొందిన వారు సకాలంలో డబ్బులు చెల్లించకపోతే తదుపరి గెలుపొందిన వారికి షాపు కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో అన్ రిజర్వ్ కేటగిరీ లెకపొయినప్పటకీ పాడేరుకు సంబంధించి ఒక షాపుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న ఒక గిరిజనేతరునికి లాటరి లో రావడంతో తదుపరి వ్యక్తికి షాపు కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ లాటరీలో సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, ఎక్సైజ్ సహాయ కమిషనర్ వి. మహేశ్వర్, రంపచోడవరం సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు నాగ రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ డిప్యుటేషన్ రద్దు చేయాలి... దుక్క సీతారాం

**పార్వతీపురం పెన్ పవర్ అక్టోబర్ 14:**కొంతకాలంగా ఆరోపణలు వినిపిస్తున్న ఉలిపిరి గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న జి. కృష్ణారావుకి తన సొంత ఊరు ఎస్. కోట మండలం ఆశ్రమం పాఠశాలలో అక్రమ డిప్యూటేషన్ ద్వారా వేయించుకొని తన పంతాన్ని నెగ్గించుకున్నాడు అని, అక్కడ పని చేస్తున్న గణపతి రావుకి ఉలిపిరి ఆశ్రమ పాఠశాలలో డిప్టేషన్ ద్వారా పంపించియున్నారు అని, ఈ డెప్యూషన్ గత డి.డి రుక్మానందయ్య చేత కొంత లంచం రూపంలో ఇచ్చి మరీ డిప్యుటేషన్ వేయించి కున్నారు అని, జి కృష్ణారావుకి ఆఫీసు అటాచ్మెంట్ పిఎంఆర్సిలో వేసి ఉన్నారు కానీ ఒక్కరోజు కూడా అతను డ్యూటీకి ఎటెండ్ అవ్వలేదు అని, ఇతనుపైన తదుపరి చర్యలు తీసుకుని అక్రమ డిప్యుటేషన్ రద్దు చేయాలని కోరుతున్నాము అని,
తదుపరి క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ ఔట్సోర్సింగ్ ప్రాదికన పని చేస్తున్న వారికి కూడా అక్రమ డిప్యూటేషన్ ద్వారా నలుగురికి వేసి ఉన్నారు. మరి ఇంత జరుగుతున్నా ఏమీ తెలియనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు అని, దీనిపైన వెంటనే తదుపరి చర్యలు కోసం ప్రాజెక్ట్ ఆఫీసర్ మరియు ప్రస్తుతం ఉన్న డిప్యూటీ డైరెక్టర్ ఎఫ్ఎసి పరిశీలన చేయవలసిందిగా కోరుతున్నాము అని, అలాగే ఈ డిప్టేషన్ లో రద్దు చేయకపోతే ఐటీడీఏ ముందు నిరాహార దీక్ష చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఐక్య కార్యాచరణ సమితి ద్వారా తెలియజేస్తున్నాము అని ఏజేఏసీ జాయింట్ సెక్రెటరీ దుక్క సీతారాం హెచ్చరించారు.

# జనవాణి ఫిర్యాదులను హెూం మంత్రి అనితకు అందజేసిన "బోడపాటి"

**(నక్కపల్లి - పెన్ పవర్ అక్టోబర్ 14::**జనసేన రాష్ట్ర కారదర్శి.రాష్ట్ర సివిల్ సప్లై బోర్డు డైరెక్టర్ బోడపాటి శివదత్ పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు నెలరోజులు పాటు జనవాణి కార్యక్రమం నిర్వహించి పాయకరావుపేట నియోజకవర్గం నుంచి వివిధ సమస్యలపై జన వాణి ద్వారా ప్రజలు అందించిన అర్జీలను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితకు శివదత్ అందజేశారు. ఏ ఏ సమస్యలపై వినతలు వచ్చాయో వాటిని హెూం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకువచ్చారు.సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన వంగలపూడి అనిత ఆయా శాఖల అధికారులు తో మాట్లాడి సమస్యలన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. శివ దత్ తో పాటు కలిసిన వారిలో జనసేన పార్టీ జిల్లా మండల శాఖ నాయకులు ఎంపిటిసి ఆకేటి గోవిందరావు, కురుందాసు అప్పలరాజు, ఉపమాక పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేశ్వరరావు, యలమంచిలి చందర్రావు, వెదుళ్ళ పాలెం బాబ్జి తదితరులు ఉన్నారు.




# ఏ.పీ సీ.ఎం చంద్రబాబు ఢల్లీ వెళ్లి ఏం లాభం?

- స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోస్టు కార్డు ఉద్యమం..
- ఢల్లీ వెళ్లిన చంద్రబాబు ఏం తీపి కబురు చెప్పారు?
- ఉత్తరాంధ్ర ప్రజల్ని కేంద్రం బానిసలుగా వాడుకుంటోంది
- జనవరి 27న లక్షమందితో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు నిరసనగా ఉద్యమం ..
- ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్ వీవీ రమణమూర్తి..





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, అక్టోబర్ 14 :** విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్టు ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్, రైటర్స్ అకాడమీ అధ్యక్షులు, 'లీడర్' సంపాదకులు వీవీ రమణమూర్తి తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ భాగస్వామ్య సంఘాల మిత్రుల ఆధ్వర్యంలో సోమవారం జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద వివిధ సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయనో సమావేశం నిర్వహించారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ తరఫున జనవరి 27, 2025న లక్షమందితో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు దశలవారీ చేపట్టాల్సిన కార్యాచరణను రమణమూర్తి అందరికీ వివరించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుంచి కేంద్రానికి పోస్ట్ కార్డు పంపించి తమ నిరసన గళాన్ని వినిపించనున్నామని, అంతేకాకుండా విశాఖను ఉక్కును కేంద్ర ప్రభుత్వం ఎందుకు ప్రైవేటీకరణ చేస్తుందో ఇంటింటికీ వెళ్లి ఉత్తరాంధ్ర ప్రజల మద్దతుతో తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా ప్రతి ఇంటి నుంచి మొదల్కె 10లక్షల పోస్టుకార్డుల్ని కేంద్రానికి పంపిస్తామని, తద్వారా తమ నిరసన గళం దేశవ్యాప్తంగా వినిపించేలా చేస్తామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం తక్షణమే రూ.10వేల కోట్ల సాయాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.చంద్రబాబు ఢల్లీ వెళ్లి ఏం లాభం? ఏపీ సీఎం చంద్రబాబు ఢల్లీ వెళ్లి కేంద్ర పెద్దలతో మాట్లాడతానని ప్రగల్భాలు పలికారని, కానీ విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయమై ఆయన ఎలాంటి తీపికబురూ చెప్పలేదని వీవీ రమణమూర్తి మండిపడ్డారు. విశాఖ స్టీల్‌ప్లాం ట్‌ను మోడీ ప్రభుత్వం దొంకదారిలో ప్రైవేట్ పరం చేయాలని చూస్తోందని, ఆదానీ, జిందాలల్ తదితర కార్పొరేట్ గ్రూపులకు లబ్ధి చేకూరేలా కేంద్రం సహకరిస్తోందని ఆరోపిం చారు. గతంలో గంగవరం పోర్ట్ కూడా అదే మాదిరి ప్రైవేట్‌పరం చేసేశారని, సుమారు 10 లక్షల మంది విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై ఆధారపడి బతుకున్నారని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల్ని కేంద్రంలోని పెద్దలు బానిసలుగా వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చే శారు. విశాఖ ఉక్కుపై పెద్ద ఎత్తున పోస్ట్ కార్డు ఉద్యమం చేపడతామని, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల సహకారంతో ఈ ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేస్తామని రమణమూర్తి హెచ్చరించారు.

# సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

**సామజిక ఆరోగ్యకేంద్రం, నాలుగు రోడ్ల కూడలిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 14.**మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రం నాలుగు రోడ్ల కూడలిలో జి/1988 సిఆర్పిఎఫ్ బెటాలియన్ కంపెనీ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ.. సామాజిక ఆరోగ్య కేంద్రం తో పాటు నాలుగు రోడ్ల కూడలి పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ప్రజలు సైతం వారి గృహాల్లో చుట్టూ పరిసరాల పరిశుభ్రం గా ఉంచుకున్నప్పుడే ఆరోగ్య వంతులుగా ఉండవచ్చని ఆయన అన్నారు. సిఆర్పిఎఫ్ బెటాలియన్ తరఫున మండలంలో గల గిరిజన ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని ఆయన తెలియజేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం లో వైద్యాధికారి సతీష్ కుమార్ తన సిబ్బందితో పాల్గొన్నరని, ఆసుపత్రి పరిసరాలు శుభ్రపరిచామన్నారు. అలాగే వైద్య కేంద్రంలో వచ్చే రోగులు వార్డుల్లో పరిశుభ్రత పాటించాలని రోగులకు సూచించారు. ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని అక్టోబర్ నెల చివరి వరకు సిఆర్పిఎఫ్ పోలీస్ ఆధ్వర్యంలో చేపడుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ పోలీసు బలగాలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.